
కృష్ణ సమర్పించు
జి.వి.ఆర్. పిక్చర్స్
శభాష్ గోపి
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత
జి.వి.రాఘవయ్య చౌదరి
దర్శకత్వం
మానికొండ మధుసూదనరావు M.A.
స్క్రీన్‌ప్లే
జి.హనుమంతరావు
నిర్వహణ:
జి.ఆదిశేషగిరిరావు B.Sc.

న టీ న టు లు

మురళీమోహన్	బేబీ మంజుల
ఈశ్వరరావు	కాంచన
రమణమూర్తి	కవిత
త్యాగరాజు	పి. ఆర్. వరలక్ష్మి
ప్రసాద్‌బాబు	జి. నిర్మల
సాక్షి రంగారావు	రాధాకుమారి
సారథి	పుష్పకుమారి
చిట్టిబాబు	జయ
శ్యాంబాబు	చైతన్య
రవికుమార్	బేబి తులసి
భీమేశ్వరరావు	అనిత

సదాశివరావు, రాళ్లబండి కామేశ్వరరావు
మోదుకూరి సత్యం, ఆదుర్తి నరసింహమూర్తి

గెస్ట్ ఆర్టిస్ట్

'నవరస నటనాసార్వభౌమ'

కె. సత్యనారాయణ

పంపిణీదారులు :

ఆంధ్ర : శ్రీ ఫిలింస్

సీడెడ్ : నవభారత్ ఫిలింస్

నైజాం : శ్రీ తారకరామా

కర్నాటక : ఎస్. వై. కె. కంబైన్స్

వెల : 15 పైసలు

కథా సంగ్రహం

రామాయపాలెం ఓ పల్లె. అక్కడ నరసయ్య సాధారణ కుటుంబీకుడు. తండ్రిపోయినప్పటి నుండి కుటుంబానికి తనే పెద్ద కాబట్టి గుట్టుచప్పుడు కాకుండా దిద్దుకొస్తున్నాడు. నర్సయ్య నిబ్బరము, కోడలు పద్మాక్షి ఔదార్యం చూసి తల్లి రాజ్యలక్ష్మమ్మ మురిసిపోయేది. నర్సయ్య తర్వాత ఇద్దరు మగపిల్లలు, ఓ ఆడపిల్లాను. నర్సయ్య తర్వాత వాడు రాజారావు. అన్న వదినల ఆదరణలో బాగా చదివాడు. ఇంజనీరయ్యాడు. పట్నంలో బాగా సంపాదిస్తున్నాడు. ఆ తర్వాత వాడు రాఘవకి చదువంటలేదు. పెద్ద అన్నగారితోనే పల్లెటూళ్ళో ఉంటాడు. ఓ పొట్టేలును పెంచుతున్నాడు, మాటంటే పడడు. ఆత్మాభిమానం కలవాడు.

అయితే ఈ సంసారాన్నంతా నెట్టుకురావడంలో, చదువులకు, దానికీ దీనికి నర్సయ్య అప్పు చేశాడు. అది పాతికవేలై కూర్చుంది. అప్పిచ్చిన ఆసామీ చెన్నకేశవులు వొత్తిడి చేస్తున్నాడు. ఆ సందర్భంలోనే చెన్న కొడుకు సారథి నర్సయ్య చెల్లెలు శాంతను చూసి వలిచె చెన్నకేశవులు తోకత్రొక్కిన త్రాచులా ఎగిసేడు. ఆఖరికి భార్య, కొడుకు చెప్పిన మీదట కట్నం లేకపోయినా పాత బాకీ పాతిక వేలు పెళ్ళికి ముందు యిస్తే సంబంధం ఒప్పుకుంటానంటాడు. నర్సయ్య అందుకు అంగీకరించాడు. ముహూర్తం పెట్టుకున్నారు.

నర్సయ్య రాఘవను రాజారావు వద్దకు పంపాడు.

రాఘవ ప్రయాణమై వెడ్తూ తన ప్రియురాలు సరోజతో చెల్లెలి పెళ్ళికాగానే తమ పెళ్ళి అని హామీ ఇచ్చాడు. సరోజ మేనమామ యింట్లో పెరుగుతోంది. అనాథ బ్రతుకు. ఆ మేనమామ కొండలుడు పీనాశి— తుంటరి. వాడి బలహీనత కనిపెట్టి ఆవూరి రౌడీ మోతుబరి ముత్యాలు ఎలాగేనా కొండలుడ్ని లొంగదీసి సరోజను పెళ్లాడాలని తాపత్రయం.

వుండ కొండలుడికి లాటరీలో ఐదులక్షలు ంది. దాంతో ముత్యాలుకు మరీకన్నెర్ర అయింది.

రాఘవ పట్నం వచ్చేసరికి రాజారావు క్యాంపు వెళ్లాడు. రాజారావు కొడుకు గోపి రాఘవ బాబాయ్‌తో ఆటలాడ్తాడు. అయితే రాజారావు భార్య లీల ఓ మోస్తరు మనిషి. ఈ బంధువులంతా తన భర్త సంపాదన తినడానికే వస్తారని అపోహ. అందుకే భర్తకు తెలియకుండా ఇంతకాలం ఇంటి గుమస్తాను ప్రలోభ పెట్టి భర్త, నర్సయ్యగార్కి పంపమని యిస్తున్న మణి యార్డర్లు, రాసిన ఉత్తరాలు అన్నీ తొక్కేసింది. రాజారావుకు ఏ పాపం తెలియదు ఇప్పుడు మరిదిని దుర్భాషలాడి వెళ్ళగొట్టింది. బాబాయ్ కోసం గోపి ఏడ్చాడు. రాఘవ పౌరుషపడి ఇంటికొచ్చి జరిగిన విషయం మరుగు పెట్టి రాజన్నయ్య పెళ్ళినాటికి వస్తాడని అబద్ధాలాడ్తాడు.

పెళ్ళి రాత్రి రాఘవ పాతికవేలు కోసం రౌడీ ముత్యాలు పొటేలుతో తన పొటేలు పందెం కలిపాడు. ఆ దుర్మార్గులు రాఘవ పొటేలు విజయం సాధించేలోగా దాన్ని చంపేశారు. రాఘవ ఏడ్చి వాళ్ళను చితకబాది డబ్బు తెచ్చి అన్నకిచ్చాడు. అన్న చెన్నకేశవుల కిచ్చాడు. మాంగల్యధారణయింది అంతలో ముత్యాలు తప్పుడుకేసు బనాయించి రాఘవను అరెస్టు చేయించాడు - పోలీసులు డబ్బు లాగేసుకున్నారు. చెన్నకేశవులు కొడుకును లాగేశాడు. నర్సయ్య కూలిపోయాడు.

చెన్నకేశవులు కోర్టు ద్వారా నర్సయ్య ఇల్లు జప్తు చేసాడు. నర్సయ్య కుటుంబంతో పట్నం చేరాడు. లీల వాళ్ని సందర్భి అవమానం చేసి వెళ్ళకొట్టింది.

గోపి పెదనాన్నా నాయనమ్మల కోసం పల్లెటూరు వచ్చాడు. కొందరు పిల్లలు వాడిమీద కచ్చపెట్టుకు తరుముతారు. గోపి దయ్యాల బంగళాలో తల దాచుకున్నాడు.

ముత్యాలు సరోజను పెళ్ళాడ్డానికి కొండలుడికి లక్ష రూపాయలిచ్చాడు. సరోజ రాత్రికి రాత్రి పారిపోయింది. ముత్యాలు కొండలుడి మీద కచ్చ పెట్టుకొని వాడి లాటరీ డబ్బు - యీడబ్బు అంతా కాజెయ్యడాన్కి వాణ్ణి భయ

పెట్టాడు. వాణ్ణీ, పెళ్ళాన్నీ కట్టేసి దయ్యాల బంగళాలో హింస పెట్టడానికి తీసుకొచ్చాడు. వాళ్ళిద్దరు చచ్చారేకాని డబ్బు వైనం చెప్పలేదు ఈ చావులు చూచి అక్కడ వున్న గోపి మొర్రో అన్నాడు. ముత్యాలు తన గ్యాంగుతో గోపిని చంపబోయాడు గోపి పారిపోయాడు. ముత్యాలు తరుముతునా డు. పగళ్ళు, రాత్రిళ్ళు ప్రాణభయంతో గోపి పరుగెడ్తూనే వున్నాడు. ముత్యాలు తరుముతూనే వున్నాడు.

ముత్యాలుకు గోపి దొరికాడా?

కుటుంబంతో సహా నర్సయ్య ఏమయ్యా

జైలు పాలైన రాఘవ ఏమయ్యాడు?

పారిపోయిన సరోజ ఏమయింది?

క్యాంపులో ఉన్న రాజారావుకు ఇవన్నీ తెలిసాయా?

చిన్నా భిన్నమైన కుటుంబం అంతా ఒకటిగా చేరిందా?

ఇన్ని ప్రశ్నలకు సమాధానాలు "శభాష్ గోపి" చిత్రం!

నెం. 1

రథి   పాడినవారు: సుశీల & రమణ

: వచ్చిందోయ్ వచ్చిందోయ్ సంక్రాంతి
తెచ్చిందోయ్ తెచ్చిందోయ్ కొత్తకాంతి

అ-ప: కలకాలం నిలవాలి యీ సంబరం
కలసి మెలసి వుండాలి మనమందరం
॥వచ్చిందోయ్॥

చరణం: ముమ్మూర్తుల కలయికయే ముల్లోకాలు
ఆ కలయిక విడిపోతే కల్లోలాలు
అన్నదమ్ములొకటైతే అదే గొప్ప బలము
కలతలేక కలిసుంటే కలదెంతో సుఖము
॥వచ్చిందోయ్॥

చరణం: రాళ్ళుపేర్చి కట్టగానె ఇల్లు కాదులే
అనురాగం వున్న ఇల్లు అసలైన ఇల్లులే
ప్రేమాభిమానాలే మన పెన్నిధులు
మమత లున్న జీవితాలు అతి మధురాలు
॥వచ్చిందోయ్॥

పాట నెం. 2

రచన : వేటూరి   పాడినవారు : బాలు & సుశీల

అతడు: నీటి మబ్బు పడుతుంటే
ఏటి గాలి కొడుతుంటే
నీ పైట పాడిందే నా పాట
ఆమె: నీ పాట పై వేసుకుంటా
నీ చూపు చుక్కెట్టుకుంటా ॥నీటి॥
అతడు: వయసే నీలో పళ్ళు చేసి
మనసే నాలో కళ్ళు తెరిస్తే
ఆమె : సొగసే నీలో సెగలు రేపి
పగలే నాలో చుక్కపొడిస్తే
అతడు : ముట్టుకుంటే ముద్దబంతి విచ్చినట్టుంది.
ఆమె : ముద్దబంతికి తుమ్మెదె ముద్దిచ్చినట్టుంది. ॥నీటి॥

అతడు; పిల్లా గాలి ఏకమైతే
పువ్వూ నవ్వూ పున్నమైతే
ఆమె : పల్లె పదము ఒక్కటైతే
పడుచందాలే పాటలైతే
అతడు: ఏరు నీవై నీరు నేనై కలిసినట్టుంది.
ఆమె : కడలి పొంగే కౌగిలింతై కమ్మినట్టుంది ॥నీటి॥

పాట నెం. ౩

రచన : దేవులపల్లి   పాడినవారు : ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం.

పల్లవి : కాళాగజ్జి కంకాళమ్మ
వేగులచుక్కా వెలగమొగ్గ
మొగ్గకాదు బుగ్గల సిగ్గుల
నిగ్గులమ్మా పెళ్ళాడే బొమ్మ ॥కాళాగజ్జా॥
చరణం : రాజాగారిది ఇది యేనుగంబారీ
రాణీగారిది ఇది మేనాసవ్వారీ
మా దాదెక్కేది ఇది వేత్రా ఘోడా
మా బావెక్కేది పాపం పిట్టగోడా
చరణం : గణ గణ గణ గణ గుళ్ళోగంటలు ఏ...
పూజకు రమ్మంటాయి పూవులు తెమ్మంటాయి
గల గల కడియాలందెలు ఏమంటాయి
వెన్నామీగడలున్నాయి కన్నా తినమంటాయి
॥కాళాగజ్జా॥
చరణం : తల్లుల మనసులు వెన్నలరాసులు
అమ్మల కన్నులు వెన్నెల దొన్నెలు
కొర కొర మంటే రాకాసి
చుర చుర మంటే చుప్పనాతి అదిగో చుప్పనాతి

పాట నెం. 4

రచన : వేటూరి   పాడినవారు : బాలు, సుశీల

వెడలే - హిరణ్యకశిపుడు వెడలే
దిక్కులు గడగడ లాడగ

...గ

...భాంతరాళములు అదరగ

... తరులు కంపించి ఆడగా ॥వెడలే॥

...: ఏడీ మా మనోహ్లాదుడు – ప్రహ్లాదుడు ఏడీ!

చదువులన్ని నేర్చాడని వింటిమి.

చూడాలని కోరికతో వుంటిమి:

చండామార్కుల నేడే పిలిపించండి!

తనయునితో సముఖానికి రావించండి:

చండా: హరి – హరి – యని మా పదువు తీయకు:

మా పని సరి సరి చేయకు!

హిరణ్య: రావయ్యా చిన్నారీ బాలకా!

కాబోయే – అసుర లోక నాయకా!

ఎలా ఎలా – నేర్చావు చదువులు!

ఏమేమి నేర్పారీ గురువులు

వినిపించు వీనులకు విందుగా

నీ బిలి బిలి పలుకులతో తీయ తీయగా

ప్రహ్లా: చదివించిరి ననుగురువులు

చదివితి ధర్మార్థ ముక్తి శాస్త్రముల్

నే చదివినవి కలవు పెక్కులు

చదువులలో సారమెల్ల చదివితి తండ్రి

హరియే నాదము వేదము

హరియే నా తోడు నీడ హరియే సర్వం

హరిస్మరణమె భవహరణం

హరి చరణమె నాకు దిక్కు – హరియేహరియే

హిరణ్య: ఏయ్ – కాలగునాలతోడ కరిపించెదను

నిన్ను విష్ణునామ జపము వీడవేనీ

ప్రహ్లా: పాము నా శ్రీహరి పవళించు పానుపు

ఉరగమ్ము నన్నేమి కరువగలదు

హిరణ్య: కొండలపైనుండి కూలద్రోయించెద

మంచిగా నా మాట ఎంచవేనీ

ప్రహ్లా: కొండమోసిన స్వామి అండగా

వుండగా వెరపేల నాకింక సురవిరోధి

హిరణ్య: కడు అగాధమ్మైన కడలిలో

ముంచెద దుడుకునహరిభక్తి విడువవేని

ప్రహ్లా : కడలి నా స్వామికి కన్యనిచ్చిన మామ
జలధి చేశేమింక జరుపగలరు

హిరణ్య: భీషణాగ్నుల పడవైతు భీతిగనుమ

ప్రహ్లా : అగ్ని హరిదాసుడను మాట అరయ వినుము

హిరణ్య: శతుడు వీనిని గొనిపోండు చక్కబరచి
మనసు మారినతోడనె మరల తెండు !

పాట నెం. ౫

రచన : ఆదుర్తి   పాడినవారు : జానకి

పల్లవి : ఒరే ముత్యాలూ
ఢమ ఢమ ఢమ ఢమ వాయిస్తా
దగుల్బాజి ఆట కట్టిస్తా
ధింతక ధింతక లాడతా
డిక్కీ–వ్వారో నేజూస్తా ॥ఒరే॥

చరణం : అశ్వరథ నీ అడుగులు వేస్తా
కసపిస కసపిస నిను నమిలేస్తా
వీరాంగం గట్టేస్తా
విలయతాండవం చేసేస్తా
ముప్పతిప్పలు పెట్టేస్తా
మూడు చెరువులు తాగిస్తా
వీరాంజనేయుడిలా
తోకజుట్టి విసిరేస్తా

చరణం: ఏబ్రాసి ఎంగిలి కొడకా
గాబరాపెడతా చూడు తడాఖా
కన్నుగుడ్లు నే పీకేస్తా
కాలూ చెయ్యి విరిచేస్తా
చాపచుట్టలా చుట్టేస్తా
ఎత్తి ఏటిలో పారేస్తా
నా ధాటికి మీరంతా
తారెత్తేలా చేసేస్తా

పాట నెం. 6

సన్   పాడినవారు : సుశీలా & కోరస్

ప: దాగుడు మూత దండా కోర్
పిల్లివచ్చె ఎలుక జోర్
ఎక్కడ దొంగలు అక్కడే గప్‌చిప్ గప్‌చిప్ గప్‌చిప్

అ-ప॥ ఉపాయముంటే దొరకవులే
దొరికావంటే దక్కవులే ॥దాగుడు॥

చరణం: లేడి పిల్లకైనా క్రూర మృగాలు పొంచి ఉంటాయి
కోడి పిల్లకైనా డేగ లెప్పుడు గోళ్ళు విప్పుతాయి
మెళకువ ఉంటే మనుగడ
కునికావంటే గడ బిడ
గడ బిడ గడ బిడ గడ బిడ ॥దాగుడు॥

చరణం: ఇంట్లో అమ్మా నాన్న తోడు ఉంటారు.
బడిలో గుడిలో గురుదేవులు కాపాడుతు ఉంటారు
ఒంటరి గుంటె నీ శక్తి
గుండె చెదిరితే గజి బిజి
గజి బిజి గజి బిజి గజి బిజి ॥దాగుడు॥

❋ ❋ ❋

సాంకేతిక నిపుణులు

సమర్పణ	: కృష్ణ
కథ, మాటలు	: ఆదుర్తి నరసింహమూర్తి
పాటలు	: దేవులపల్లి, దాశరధి, వేటూరి, వీటూరి, జాన్సన్, ఆదుర్తి.
సంగీతం	: జె. వి. రాఘవులు
నేపథ్యగానం	: బాలసుబ్రహ్మణ్యం, సుశీల, జానకి.
మేకప్ చీఫ్	: సి. మాధవరావు
నృత్యాలు	: శ్రీనివాస్
స్టంట్స్	: రాఘవులు
స్టిల్స్	: శేషారావు
పబ్లిసిటీ డిజైన్స్	: ఈశ్వర్
పబ్లిసిటీ ఇన్ - ఛార్జి	: మోహన్ కుమార్
ప్రొడక్షన్ కంట్రోలర్	: జి. సత్యరాజు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	: ఏ. రామమోహనరావు. (రాంబాబు)
సాంగ్ రికార్డింగ్ & రీ-రికార్డింగ్	: పి. వి. కోటేశ్వరరావు (జెమినీ)
అవుట్ డోర్ యూనిట్	: శారదా ఎంటర్ ప్రైజస్
ప్రాసెసింగ్ & ప్రింటింగ్	: జెమిని కలర్ లేబరేటరీ
అసోసియేట్ డైరెక్టర్	: టి. చిట్టిబాబు
ఫొటోగ్రఫీ	: వి.యస్.ఆర్. కృష్ణారావు
కూర్పు	: కోటగిరి గోపాలరావు

స్క్రీన్ ప్లే : జి. హనుమంతరావు

దర్శకత్వం : మానికొండ మధుసూదనరావు

నిర్వహణ : జి. ఆదిశేషగిరిరావు, B.S.C.

నిర్మాత : జి. వి. రాఘవయ్య చౌదరి


కృష్ణ సమర్పించు
జి.వి.ఆర్ పిక్చర్స
శభాష్ గోపి
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: జి.వి. రాఘవయ్య చౌదరి
జి. హనుమంతరావు
నిర్వహణ: జి. ఆదిశేషగిరిరావు B.Sc.
దర్శకత్వం: మానికొండ మధుసూదనరావు M.A.